


హైదరాబాద్ వార్త

# ఏం చేద్దాం..?

-ఓవైపు మున్సిపాలిటీల విలీనం..
-మరోవైపు బడ్జెట్ రూపకల్పన
-జీహెచ్ఎంసీ అధికారుల కసరత్తు
-బడ్జెట్‌పై లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్న అధికారులు
-ఈనెల 11న స్టాండింగ్ కమిటీ సమావేశం
-రూ.11వేల నుంచి 13వేలకోట్ల మధ్యలో ఉండే అవకాశం




**హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ అధికారులు ఒక వైపు విలీన ప్రక్రియను కొసాగిస్తూనే మరో వైపు బడ్జెట్ పై కసరత్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగం గానే ఇప్పటికే జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాల అధిపతుల నుంచి వచ్చే ఆర్థిక సంవత్సరానికి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను తెప్పించుకున్న ఉన్నతాధికారులు విలీనం చేస్తున్న 27 స్థానిక పట్టణ సంస్థలను కూడా పరిగణలోకి తీసుకుని, ప్రతిపాదిత యూఎల్ బడ్జెట్ పై మళ్లీ కసరత్తు చేయాలా? లేక ఇప్పటికే చేసిన కసరత్తు ప్రకారం 624 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఆరు జోన్లు, 30 సర్కిళ్లు, 150 మున్సిపల్ వార్డులుగా ఉన్న జీహెచ్ఎంసీ పాలక వర్గం ఆదేశాల మేరకు ఈ విస్తీర్ణానికి బడ్జెట్ రూపకల్పన చేయాలని భావిస్తుండటంతో వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) లో విలీనమవుతున్న పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక మనుగడ ఏమిటీ? అన్న కోణంలో కూడా జీహెచ్ఎంసీ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంలో లీగల్ ఒపీనియన్ కూడా తీసుకుంటున్నారు. సర్కారు ఆదేశిస్తే ప్రతిపాదిత యూఎల్ బీలను కలుపుకుని బడ్జెట్ తయారు చేస్తామని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అయితే ఈసారి వచ్చే ఆర్థిక సంవత్సరం 2026-27 సంవత్సరంలో బడ్జెట్ అంచనాలు రూ. 11 వేల కోట్ల నుంచి 13వేల కోట్ల మార్కును చేరే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెవెన్యూ రిసీట్స్ రూ.4,445 కోట్లుగా ఉండగా, ఈ ఏడాది రూ. 5,550 కోట్లుగా ఉండవచ్చనని, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ రూ.4000 కోట్లుగా ప్రస్తుతముండగా, వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) లో క్యాపిటల్ వ్యయం రూ. 5500 కోట్లుకు పెరిగే అవకాశముంది. 2024-25లో బడ్జెట్ అంచనాలు రూ. 7,937 కోట్లుగా ఉంటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనాలు రూ.8,440 కోట్లుగా ప్రతిపాదించారు. ఈ రెండు బడ్జెట్ల వ్యత్యాసం రూ.503 కోట్లుగానే ఉంది. అయితే, వచ్చే ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ అంచనాలు ఎక్కువగానే ప్రతిపాదించే అవకాశాలున్నట్లు తెలుస్తుంది.

**11న స్టాండింగ్ కమిటీ సమావేశం..**

నగరాభివృద్ధి అభివృద్ధి, పరిపాలన, అత్యవసర సేవల నిర్వహణకు సంబంధించి తీసుకునే నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించే జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఈ నెల 11న సమావేశం కానున్నట్లు తెలిసింది. కానీ ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 4న స్టాండింగ్ కమిటీ జరగాల్సి ఉండగా, 11వ తేదీకి వాయిదా పడింది. ఈ సమావేశంలో నూతన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జీహెచ్ఎంసీ బడ్జెట్ పై చర్చ జరగనున్నట్లు తెలిసింది. బడ్జెట్ రూపకల్పనకు సంబంధించి విలీనం కానున్న 27 పట్టణ స్థానిక సంస్థలను కలిపి బడ్జెట్ రూపకల్పన చేసే విషయాన్ని కూడా సభ్యులు ప్రస్తావించే అవకాశాలున్నాయి.

## మహేష్‌బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

-ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ -జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మనుచౌదరి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇంచార్జ్ కలెక్టర్ మనుచౌదరీ

**హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** ఏపీ మహేష్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికలను సజావుగా, ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని ఇంచార్జీ కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఈమేరకు శనివారం నాంపల్లిలోని కమలా నెహ్రు పాలిటెక్నిక్, సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయలలో చేపట్టిన ఏర్పాట్లను, పోలింగ్ బూతులను,పోలింగ్ బ్యాక్సులను అలాగే పోలింగ్ సామాగ్రిని పంపిణీ ప్రక్రియను, బ్యాలెట్ పత్రాలను జిల్లా రెవెన్యూ అధికారి ఈ . వెంకటాచారి, పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహేష్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల కోసం నెల 7వ తేదిన ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సర్వం సిద్ధం చేశామని, ఎన్నికలు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లో సుమారు 37 వేల 142 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, మొత్తం 78 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో భాగంగా హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, కమలా నెహ్రూ పాలిటెక్నిక్ , సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయలో 68 పోలింగ్ కేంద్రాలు, అలాగే మహారాష్ట్ర, రాజస్థాన్, ఆంధ్ర ప్రదేశ్ తో పాటు తెలంగాణలో ని మూడు జిల్లాలలో కలుపుకొని 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు.విధులు కేటాయించిన సిబ్బంది ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలని, ఓటింగ్ సమయంలో నిబందనలు పాటించాలని, ఎలాంటి తప్పులు దొర్లకుండా బాధ్యతతో పాటు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అలాగే పోలింగ్ జరుగు పరిసరాల్లో ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్‌డిఓ సాయిరాం,సెంట్రల్ జోన్ అడిషనల్ డిసిపి ఆనంద్, ఎసిపి ప్రవీణ్ కుమార్, లా ఆఫీసర్ శ్రీధర్, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజి స్ట్రేట్ జ్యోతి,డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ ప్రసన్న, తహాసీల్దార్ నయీముద్దీన్, సిఐ భరత్ కుమార్, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరలు పాల్గొన్నారు

## ప్రపంచ స్థాయిలో తెలంగాణ ప్రతిష్ట

- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై మంత్రి పొంగులేటి సమీక్ష



**నేరెడ్ మెట్, రాచకొండ కమిషనరేట్, డిసెంబర్ 6:** భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ రాష్ట్ర ప్రతిష్టకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి అనేక రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను ఆహ్వానించినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు 2037 విజన్, 2047 విజన్ లకు సంబంధించిన ప్రభుత్వ లక్ష్యాలను ఈ సమ్మిట్ వేదికగా వివరించనున్నామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రగతి దేశీయ రాష్ట్రాలతో కాకుండా, అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడే విధంగా ప్రభుత్వం విధానాలు అమలు చేస్తోందన్నారు. 2035 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యంగా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

ఇండిగో విమానాల రద్దు సమ్మిట్‌పై ప్రభావం చూపే పరిస్థితి లేదని, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

## 8 నుండి నిమ్స్ నర్సుల శాంతియుత ఆందోళన

**జూబ్లీహిల్స్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** పంజాగుట్టలోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో సేవలందిస్తున్న నర్సింగ్ అధికారులు, సిబ్బంది సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారం కాకపోవడంతో నిమ్స్ నర్సెస్ యూనియన్ డిసెంబర్ 8 నుంచి శాంతియుత ఆందోళన కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు యూనియన్ ప్రకటించింది.ఈఎల్ ఎన్‌హాన్స్‌మెంట్, గ్రాట్యుటీ పెంపు, మహిళా ఉద్యోగులకు 3 నెలల చైల్డ్ కేర్ లీవ్, ఖాళీ పోస్టుల భర్తీ చేసి, కాంట్రాక్ట్ నర్సింగ్ అధికారులపై భారం తగ్గించాలని, క్లినికల్ నర్సింగ్ ఆఫీసర్స్‌కు ప్రత్యేక క్యాడర్ ఏర్పాటు చేయాలని, అధిక నర్స్ పేషెంట్ నిష్పత్తి కారణంగా ఏర్పడుతున్న పని ఒత్తిడి, ఆన్‌లైన్ అడ్మినిస్ట్రేటివ్ వర్క్ తగ్గించాలని, ఉద్యోగులకు సమయానికి హెల్త్ చెకప్, ఇన్‌ఛార్జ్ మెడిసిన్స్ అందించాలని, కాంట్రాక్ట్ నర్సింగ్ అధికారుల ఆధారితులకు హెల్త్ కేర్ బెనిఫిట్స్‌ను అమలు చేయాలని కోరుతున్నారు. వీటితోపాటుగా మెరుగైన ఆరోగ్య సేవల కోసం అవసరమైన లాజిస్టిక్స్, సరఫరాలను సమకూర్చాలని, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌లకు ప్రత్యేక కార్యాలయ గదులు ఏర్పాటుచేయాలని, నర్సింగ్ అధికారుల వేతన అసమానతలు తొలగించాలని, రిటైర్డ్ సిబ్బందికి బకాయి చెల్లింపులు తీర్చాలని, డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు నిర్వహించి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను పూర్తి చేయాలని కోరారు.

యూనియన్ ప్రతినిధులు పలుమార్లు సమావేశాలు, వినతిపత్రాలు ఇచ్చి నా ప్రతిస్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీ సుకున్నట్లు తెలిపారు.

రోగుల సేవలపై ప్రభావం పడకుండా, పూర్తిగా శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతిలోనే వివిధ రూపాల్లో నిరసనలు చేపట్ట నున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

# హారన్ కొడితే.. ఆగాల్సిందే

-ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద "హాంక్ మోర్.. వెయిట్ మోర్"
-శబ్దకాలుష్యాన్ని తగ్గించేందుకు వినూత్న ప్రయోగం
-ముంబై, బెంగళూరు నగరాల్లో విజయవంతంగా అమలు
-హైదరాబాద్‌లోనూ అమలు చేయాలని పర్యావరణ వేత్తల సూచన





**హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో వాహనదారుల ఓపికకు పరీక్ష ఎదురవుతుందనే చెప్పాలి. ముఖ్యంగా ట్రాఫిక్ కూడళ్ల వద్ద ఎరుపు సిగ్నల్ పడిన వెంటనే.. వెనక ఉన్న వాహనదారులు అదే పనిగా హారన్ మోగించడం సర్వసాధారణంగా మారింది. ఈ ధోరణి కారణంగా నగరంలో శబ్ద కాలుష్యం ఆందోళనకరంగా పెరుగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాల ప్రకారం.. నివాస ప్రాంతాల్లో ఉదయం 55 డెసిబుల్స్, రాత్రి 45 డెసిబుల్స్ కంటే శబ్ద తీవ్రత ఉండకూడదు. సున్నిత ప్రాంతాలైన ఆసుపత్రులు, విద్యాసంస్థల సమీపంలో ఈ పరిమితి ఉదయం 50 డిబి, రాత్రి 40 డీబీకి మించకూడదు. కానీ హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లలో ఈ పరిమితి క్రమంగా పెరుగుతూ పోతోంది. ముఖ్యంగా.. నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలైన గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ప్యారడైజ్ సెంటర్లలో శబ్ద తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. కొన్ని సందర్భాల్లో ఈ ప్రాంతాల్లో శబ్ద తీవ్రత ఏకంగా 110 డెసిబుల్స్‌ను కూడా దాటినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇది దీర్ఘకాలంలో వినికిడి లోపం, ఒత్తిడి, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

**హాంక్ మోర్.. వెయిట్ మోర్..**

ఈ నేపథ్యంలో, హారన్ మోగించడాన్ని నియంత్రించడం అత్యవసరం. శబ్ద కాలుష్యం అధికంగా ఉన్న నగరాల్లో ముంబయి ఒకటి. దీనిని నియంత్రించేందుకు, ముంబయి ట్రాఫిక్ విభాగం 2020లో వినూత్నమైన "హాంక్ మోర్.. వెయిట్ మోర్" అనే విధానాన్ని అమలు చేసింది. ఈ పద్ధతి చాలా ఆసక్తికరంగా, ప్రభావవంతంగా ఉంది. ఈవిధానంలో ట్రాఫిక్ కూడళ్ల వద్ద ప్రత్యేక సౌండ్ సెన్సర్‌లను అమరుస్తారు. ఎరుపు సిగ్నల్ పడినప్పుడు, ఎవరైనా వాహనదారులు అనవసరంగా అధికంగా హారన్ మోగిస్తే, ఈ సెన్సర్‌లు ఆ శబ్దాన్ని గుర్తిస్తాయి. శబ్ద తీవ్రత నిర్ణీత పరిమితిని మించితే ఆటోమేటిక్‌గా రెడ్ సిగ్నల్ సమయం దానంతట అదే ఎక్కువ సెకన్లకు పెరుగుతుంది. శబ్ద తీవ్రత నియంత్రణలోకి వచ్చి తగ్గుముఖం పడితేనే గ్రీన్ సిగ్నల్ పడుతుంది. ఈ నిర్ణయం కారణంగా.. ముంబైలోని ఆయా కూడళ్లలో హారన్ మోగించడం ఏకంగా 60 శాతం మేర తగ్గింది. ఈ పద్ధతిని అమలు చేసిన తొలి నగరంగా ముంబై గుర్తింపు పొందింది. అలాగే ముంబై తరహాలో బెంగళూరు కూడా ఈ ఏడాది జూన్‌లో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేసి, సానుకూల ఫలితాలను పొందింది.

**హైదరాబాద్‌లో ఎప్పుడో ..?**

దేశంలోనే అత్యధిక శబ్ద కాలుష్యం ఉన్న టాప్5 నగరాల్లో హైదరాబాద్ ఒకటిగా ఉంది. ముంబై, బెంగళూరు నగరాల విజయాలను దృష్టిలో ఉంచుకుని.. హైదరాబాద్ ట్రాఫిక్ కూడళ్లలో కూడా ఈ "హాంక్ మోర్.. వెయిట్ మోర్" విధానాన్ని తీసుకువస్తే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. ఈ టెక్నాలజీ ఆధారిత పరిష్కారం ప్రజలలో మార్పు తీసుకొచ్చి, శబ్ద కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంలో దోహదపడుతుందని చెబుతున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డులు పాత్ర కీలకం

- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్



సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ సిపి వీసీ సజ్జనర్

**చార్మినార్,డిసెంబరు 6 ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు కీలకమైన పాత్ర పోషిస్తున్నారని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనర్ అన్నారు.హోంగార్డుల సంక్షేమం కోసం త్వరలోనే సీటీ పోలీస్ శాఖ విభాగంలో ప్రత్యేకంగా హోంగార్డ్ కోఆపరేటివ్ సొసైటిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. హైదరాబాద్ పాతబస్తీ పెటాబూర్జులోని సిఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో సిటి పోలీస్ ఆధ్వర్యంలో శనివారం హోంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ నగరంలో దాదాపు 5 వేల మంది హోంగార్డులు అంకిత భావంతో పని చేస్తున్నారని కొనియాడారు.హోంగార్డుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న సొసైటీలో ఇప్పటికే 2000 మంది చేరారని,మిగిలిన వారు కూడ సభ్యత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన హోంగార్డులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేసే అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు.అవినీతి,అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని.క్రమ శిక్షణతో మెలిగి మంచి పేరు తీసుకు రావాలని ఆయన తెలియజేశారు.అనంతరం పరేడ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన వారితో పాటు విధి నిర్వాహణలో ప్రతిభ చూపిన 25 మందికి సిపి సజ్జనర్ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఇతర కారణాలతో మృతి చెందిన 18 మంది హోంగార్డుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమరలో డిసిపి (సిఎఆర్) రక్షిత కృష్ణమూర్తి, హోంగార్డ్స్ కమాండెంట్ కిషన్‌రావు,పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ శుక్రవారం రాత్రి నాకాబందీ ఆపరేషన్ కవచ్ కార్యక్రమంలో భాగంగా చార్మినార్ సమీపంలోని గుల్జారాహౌస్ ప్రాంతంలో పర్యటించి తనిఖీలను ప్రత్యక్షంగాపర్యవేక్షించారు.పోలీస్ సిబ్బందికి ఆయన తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డిసిపికిరణ్ ఖరే ప్రభాకర్,చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ.రమేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆహ్లాదాన్ని అందించే పార్కుల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే తలసాని



కొవల్ స్కూల్ గ్రౌండ్ పార్కులో వివిధ శాఖ అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే తలసాని తదితరులు

**సంజీవరెడ్డి నగర్,డిసెంబర్ 6 ప్రభాతవార్త:** ప్రజల అవసరాలను గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం సనత్ నగర్‌లోని కోవల్ స్కూల్ గ్రౌండ్ పార్కులో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి పరిశీలించారు. పార్కులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,సౌకర్యాల గురించి స్థానికులకు అడిగి తెలుసుకున్నారు. పార్కుకు వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న పాత్ వేలు,కొన్ని చోట్ల పాత్ వేల లెవల్స్ సరిగా లేవని గుర్తించిన ఎమ్మెల్యే, నూతన పాత్ వేల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. అదే విధంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని,అవసరమైన వివిధ రకాల పూలు, సువాసనలు వెదజల్లే నూతన మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్కుకు వచ్చే వారు కూర్చునేందుకు వీలుగా కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు. పార్కులోన లైట్లకు అడ్డంగా చెట్ల కొమ్మలు ఉన్నాయని,కొన్ని లైట్లు వెలుగడం లేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా లైట్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, వెలగని లైట్లను గుర్తించి నూతన లైట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నగరంలోని అత్యధిక పార్కులు సనత్ నగర్ డివిజన్‌లో ఉన్నాయని, ప్రజల భాగస్వామ్యంతో పార్కుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, డిసి శ్రీనివాస్, ఇఇ వెంకట నారాయణ, వాటర్‌వర్క్స్ జిఎం ప్రభాకర్, అగ్రికల్చర్ అధికారి సిద్ధు,హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి, స్ట్రీట్ లైట్ డిఈ శిరీషా,ఎలక్ట్రికల్ ఏడిఈ వంశీ కృష్ణ, ఏఈ జమీల్, సీనియర్ నాయకులు సురేశ్ గౌడ్,కరుణాకర్‌రెడ్డి, ఖలీల్, కరీంలాలా, జమీర్, సమీ ఉల్లా,కాలనీ వాసులు శేషగిరి రావ్, అనంద్, శ్రీనివాస్‌రెడ్డి, వంశీ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు విధి నిర్వాహణతో పాటు క్రీడారంగాల్లో ప్రతిభకనబర్చాలి : సిఈఓ అరవింద్



సికింద్రాబాద్ పోలో గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్స్‌ను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ బోర్డు సిఈఓ అరవింద్ ద్వివేది

**కంటోన్మెంట్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** నిత్యం కంటోన్మెంట్ బోర్డు ప్రజలకు సేవలు చేయడంతో పాటు అప్పుడప్పుడు బోర్డు ఉద్యోగులంతా ఉల్లాసంగా ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమని బోర్డు సిఈఓ అరవింద్ కుమార్ ద్వివేది తెలిపారు. శనివారం సికింద్రాబాద్ జింఖానా పోలో గ్రౌండ్‌లో వివిధవిభాగాల్లో పనిచేస్తున్న బోర్డు ఉద్యోగులకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ ప్రతి రోజు తమ విధి నిర్వాహనలో ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడంతో పాటు తమ కుటుంబ సభ్యులకు, బంధువులకు సమయం కెటాయించడం సహజమేనన్నారు. కొన్ని సందర్భాల్లో ఉద్యోగులంతా కలిసి క్రీడా పోటీలు నిర్వహించుకుంటే ప్రతి ఒక్కరిపై ప్రేమ, ఉత్సాహం కలుగడంతో పాటు ఇలాంటి టోర్నమెంట్స్ భవిష్యత్తులో జ్ఞాపకాలు ఉంటాయన్నారు. కంటోన్మెంట్ బోర్డులోని ఇంజనీరింగ్, శానిటేషన్, అడ్మినిస్ట్రేషన్, వాటర్ విభాగాల ఉద్యోగులు నాలుగు జట్లుగా ఏర్పాటు చేసుకొని క్రికెట్ టోర్నమెంట్స్‌ను నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్స్‌ను ప్రారంభించడంతో పాటు సిఈఓ అరవింద్ కుమార్ ద్వివేది క్రీడా పోటీల్లో పాల్గొనడంతో ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న హన్మంత్‌రెడ్డి

**నిజాంపేట్, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని సుభాష్ చంద్ర బోస్ నగర్ -బికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు మహమ్మద్ హనీఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఆదేవిధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభ్నుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధిలో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలియచేసారు. నవీన్ గౌడ్, కృష్ణ గౌడ్, ప్రభు గౌడ్, ప్రశాంత్ కుమార్, మహమ్మద్ జైబుయిన్, విష్ణు వర్ధన్, ఎల్లయ్య, రాములు, వెంకటయ్య, మధుసూదన్ గౌడ్, ప్రభావతి, వెంకటమ్మ, హాలీ బేగం, నాగరాణి, అరుణ, లావణ్య, రాణి, పద్మమ్మ, యాదమ్మ, వనితలు పార్టీలో చేరారు.

## అభివృద్ధికి సహకరించండి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



సిసి రోడ్లు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**అల్వాల్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా జరిగే అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. శనివారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని మానస సరోవర్, ప్రకాష్ నగర్‌లులో 19లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మర్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు అనీల్ కిషోర్, డోలి రమేష్, సయ్యద్ మోసిన్, ప్రభాకర్, జనార్ధన్, మురళి గౌడ్ పాల్గొన్నారు.

## భారతీయ ప్రాచీన వైద్య విధానాలకు పూర్వవైభవం తథ్యం : ఆలే శ్యామ్ కుమార్



క్లీనిక్‌ని ప్రారంభిస్తున్న శ్యామ్ కుమార్

**గచ్చిబౌలి, డిసెంబర్ 6, ప్రభాతవార్త;**

భారత్‌లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. కొండాపూర్ రాజరాజేశ్వర నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవృద్ధి హోమియో పతిక్ అండ్ వెల్‌నెస్ క్లీనిక్‌ని ఆయన లాంఛనంగా ప్రారంభించి, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయుఃవృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు భైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ట రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్‌లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హోమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడినప్పుడు ప్రాథమిక దశలోనే ఆయుర్వేదం, హోమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యాన్ని ఎంచుకోవాలని సూచించారు. వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, ఎస్‌బిఐ రిటైర్డ్ ఏజీఎం బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు హోమియో వైద్య ప్రియులు పాల్గొన్నారు.



బోయిన్‌పల్లి చౌరస్తాలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు



బోయిన్‌పల్లి మార్కెట్ వద్ద అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న చైర్మన్ ఆనంద్ బాబు, కార్యదర్శి వెంకన్న తదితరులు



తుకారాంగేట్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న




కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



కెపిహెచ్‌బిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బండి రమేష్



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రంగరాయ ప్రసాద్



బిఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న త్రికాల మనోజ్ కుమార్, తదితరులు.



బేగంపేట ఫతేనగర్ లింక్ రోడ్డు వద్ద అంబేద్కర్ కు నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి.



అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న కార్పోరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్.



రహమత్‌నగర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్.



కళ్యాణ్‌నగర్ వెంచర్3 చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి.



బన్సీలాల్ పేట లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్



మోహన్‌నగర్ బస్తీలో ఎ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పీ నేతలు



బోయిన్పల్లి డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ వెజిటేబుల్ మార్కెట్ వద్దనున్న అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న నేతలు



లాలాపేట్‌లో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు



మహాత్మాజ్యోతిరావు పూలే ఆధ్వర్యంలో పురానాపూల్ చౌరస్తా వద్ద ఏర్పాటు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం



బండ్లగూడ జాగీర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు.



బిజెపి అడిక్ మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్ స్థానిక కట్టంబావి బస్తీ లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన దృశ్యం



డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర క్రిస్టియన్ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్, బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్, చార్మినార్ కాంగ్రెస్ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్, యాకుత్‌పుర కాంగ్రెస్ ఇంఛార్జి కె.రవిరాజ్, కాంగ్రెస్ నాయకులు



కిషన్‌బాగ్‌లో భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బహదూర్‌పురనియోజకవర్గం బిఆర్ఎస్ యువత అధ్యక్షులు సాయి కిరణ్, ఎస్‌సిఆర్‌పి సోసైటీ ప్రతినిధులు సంతోష్, నర్సింహ్మా, బిఆర్ఎస్ నాయకులు హమీద్, సాబుద్దీన్ తదితరులు

# అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగనర్ మహనీయుల చౌరస్తాలో జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.



జూబ్లీహిల్స్ డివిజన్ మహనీయుల కూడలిలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ నేతలు బోజిరెడ్డి, ముద్దంగుల శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించారు.

## క్రిస్టియన్ స్మశాన వాటిక ప్రహరీ త్వరగా నిర్మించాలి

**సికింద్రాబాద్, నవంబర్ 6 ప్రభాతవార్త:** బోయిగూడ క్రిస్టియన్ స్మశానం వాటిక వద్ద నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులను క్రిస్మస్ పండుగ నాటికీ పూర్తి చేయాలనీ బీఆర్ఎస్ పార్టీ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, ట్రాఫిక్ పోలీస్, లా అండ్ ఆర్డర్ పోలీస్, టీ స్టెప్ అధికారులతో కలిసి స్మశాన వాటిక వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఏసీడీపీ నిధుల నుండి దాదాపు 1.08కోట్ల రూపాయలను ఈ ప్రహరీ గోడ, బాత్రూంల నిర్మాణానికి తలసాని శ్రీనివాస్ యాదవ్ నిధులు కేటాయించారు. ఈ ప్రహరీ గోడ బోయిగూడ ప్రధాన దారి నుంచి ఉండడంతో పనులు జరిగే సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగుతున్నాయిని, కాబట్టి రాత్రి సమయంలో జేసీబీ సహాయంతో పనులను త్వరగా పూర్తి చేయాలనీ చిలకలగూడ ట్రాఫిక్ ఏసీపీ జగన్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రహరీ మూల వద్ద ట్రాఫిక్ కు ఇబ్బందులు వస్తున్నాయని కాబట్టి



అధికారులతో సమావేశమైన గుర్రం పవన్‌కుమార్ గౌడ్

కొద్ది గా వెనక్కి జరిగి ప్రహరీ నిర్మించాలన్న పోలీసుల విజ్ఞప్తికి కమిటీ అధ్యక్షులు జయరాజ్ కూడా అంగీకారం తెలిపారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండాప్రహరీ గోడ నిర్మాణానికి అంగీకరించిన జయరాజ్‌ను ట్రాఫిక్ సీఐ జగన్ రెడ్డి, చిలకలగూడ డీఐ మోహన్‌బాబులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమం టీ స్టెప్ అధికారి అఖిల్, ఎస్ఐ రవికుమార్, ఏసురి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ గౌడ్ సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, రవి హరి చారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ



రాంచంద్ బాలికల ఉన్నత పాఠశాలలో నోటుపుస్తకాలను పంపిణి చేసిన దృశ్యం

**చిక్కడపల్లి డిసెంబర్ 6 (ప్రభాతవార్త ) :** ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోని శ్రీ రాంచంద్ బాలికల ఉన్నత పాఠశాలలో రాం దూర్వాసుల ఆధ్వర్యంలో పిల్లలకు నోటుపుస్తకాలను పంపిణి చేసారు. వీటితో పాటు తినుబండారాలు, సానిటరీ న్యాప్కిన్స్ పంపిణి చేసారు. తాను ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించానని, ఎక్కడ చదివాను అనేది ముఖ్యంకాదని బాగా చదువుకుని చిన్నారులందరు ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సుప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వంశీ రామరాజును పరామర్శించిన మండలి బుద్ధప్రసాద్



ప్రముఖ రచయిత్రి, తెలుగు అకాడమీ పూర్వ ఉప ఏపీ శాసనసభ ;పూర్వ డిప్యూటీ స్పీకర్, అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ సంచాలకులు డా. తెన్నేటి సుధా దేవి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న

**చిక్కడపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ప్రముఖ రచయిత్రి, తెలుగు అకాడమీ పూర్వ ఉప సంచాలకులు డా. తెన్నేటి సుధా దేవి మరణం సాహితీలోకానికి తీరని లోటని ఏపీ శాసనసభ ;పూర్వ డిప్యూటీ స్పీకర్, అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం నల్లకుంటలో ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన కళాబ్రహ్మ శిరోమణి డా. వంశీ రామరాజు సతీమణి తెన్నేటి సుధాదేవిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉత్తమ రచయిత్రి స్థాయిలో ఎన్నో రచనలు చేయటమే కాకుండా వంశీ సంస్థకు 55 సంవత్సరాలుగా అధ్యక్షురాలిగా ఉంటూ అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసిన డా. తెన్నేటి సుధా దేవి చిరస్మరణీయురాలని కొనియాడారు. బలిజేపల్లి లక్ష్మీ కాంతం గురించి పరిశోధన చేసి డాక్టరేట్ పొందటమే కాకుండా ఎంఏ తెలుగు లో మాడపాటి హనుమంతరావు స్వర్ణ పతకాన్ని కూడా సుధా దేవి పొందారని, ప్రపంచంలో ఏ భాషలోనూ ఎవరూ రాయని సామెతల ఆధారంగా 500 రేడియో నాటికలను రచించిన ఘనత పొందిన తెలుగు బిడ్డ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ రామరాజు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్య ప్రామాణీకరణ విధివిధానాల రూపకల్పన అత్యవసరం

### -ప్రఖ్యాత కూచిపూడి గురువులు

**నాంపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త :** కూచిపూడి నృత్యాన్ని ప్రామాణీకరించి తెలుగు విశ్వవిద్యాలయ నిర్వహణలో జరిగే పరీక్షా విధివిధానాలకు దిశానిర్దేశం చేయడం అత్యవసరమని పలువు ప్రముఖ కూచిపూడి నృత్యగురువులు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు లోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో సిద్ధనాట్య కళాసమితి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం సర్టిఫికెట్ పరీక్ష ప్రథమ, ద్వితీయ సంవత్సరం, డిప్లొమా విద్యార్థులకు సిద్ధాంతం మరియు ప్రాయోగిక అంశాలపై నిర్వహించిన నాట్యశాస్త్ర సమీక్ష సదస్సులో గురువులు కూచిపూడి నృత్యంపై సమీక్షించారు. ఈ సందర్భంగా నృత్యగురువులు డా. భాగవతుల సేతురామ్, డా. పసుమర్తి శేషుబాబు, డా. జొన్నలగడ్డ అనురాధ, డా. కె.అనితారావు, డా. కె.యామిని యశోద, ప్రియాంక వెంపటి, రవిశంకర్ తదితరులు సదస్సులో పాల్గొని



కూచిపూడి నృత్యశాస్త్ర సమీక్షా సదస్సులో పాల్గొన్న నాట్యగురువులు

యువ నృత్యకళాకారిణులకు, గురువులకు కూచిపూడి శాస్త్రం, తాళం, లయ, పాఠ్యాంశాలపై పలు విలువైన సూచనలు అందించారు. సమితి సభ్యులు సుధామాల, రేణుక ప్రభాకర్, అడపా భరణి, నళిని రమణ, ఆర్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొనగా సంస్థ అధ్యక్షురాలు వాణిరమణ స్వాగతోపన్యాసం కావించగా శ్రీలత నారపరాజు వందన సమర్పణతో సదస్సు విజయవంతంగా ముగిసింది. డా. సుమిత్ర పార్థసారథి సమన్వయకర్తగా వ్యవహరించారు.

## సంగీత, సాహిత్య కార్యక్రమాలను ప్రోత్సహించాలి



ప్రసంగిస్తున్న ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్

**చిక్కడపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త :** సంగీత, సాహిత్య కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీ ధ్యుతి మ్యూజికల్ అకాడమీ, ఇషాన్ ఫౌండేషన్, విజయ క్రియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రఖ్యాత గాన గంధర్వుడు, పద్మశ్రీ డాక్టర్ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వాహక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పేరి నాగేశ్వరరావు, పేరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో 12 గంటల నిరంతర సంగీత కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేకంగా, దేశవ్యాప్తంగా పేరొందిన నిష్ణాతులైన గాయని-గాయకులతో పేరి నాగేశ్వర్ రావు బృందం నిర్వహిస్తున్న సంగీత కార్యక్రమాలు అత్యంత అభినందనీయం అని పేర్కొన్నారు. అలాగే, స్కూల్ పిల్లలకు సహాయం చేయడం, పాఠశాలలకు ఆర్థికంగా తోడ్పాటు అందించడం, ఉప్పల్‌లోని అభయ ఫౌండేషన్ లో గత 18-20 సంవత్సరాలుగా నిరంతరంగా అన్నప్రసాదాన్ని అందించడం వంటి సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా కొనియాడారు. 150 పాటలను 16 మంది గాయకులు తమదైన శైలి, అభిరుచి, శ్రుతి-లయ సమన్వయంతో సుమారు 150 పాటలు ఆలపించారు. ఘంటసాల గారి ప్రతి గీతమూ ఒక నిత్యకావ్యం; వాటిని భావప్రధానంగా పాడటంలో పాల్గొన్న కళాకారుల కృషి ప్రశంసనీయమన్నారు. లయన్స్ క్లబ్ హైదరాబాద్ శతాబ్ది పూర్వ ఉపాధ్యక్షుడు కందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్‌లో దొంగతనం

**కంటోన్మెంట్, నవంబర్ 6 ప్రభాతవార్త:** బోయినపల్లి మార్కెట్ యార్డులో శుక్రవారం రాత్రి ఓ వ్యాపారి దుకాణంలో దొంగతనం జరిగింది. మార్కెట్ యార్డులోని వ్యాపారి శంకర్‌కు చెందిన బి56 దుకాణంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. రూ. 2లక్షల 53 వేల రూపాయల నగదు దొంగిలించినట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కొంతమంది రైతులకు డబ్బులు ఉదయం ఇవ్వడానికి దుకాణంలో భద్రపరిచినట్లు బాధితులు తెలిపారు. కాగా మార్కెట్ యార్డ్ లో నిత్యం సెక్యూరిటీ, రైతులు వ్యాపారస్తులు తిరుగుతుంటారు. తిరుమలగిరి పోలీసులు సీసీ ఫుటేజీ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆయిల్ ట్యాంకర్ ఢీకొని వృద్ధుడు దుర్మరణం

**సరూర్‌నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ గుర్తు తెలియని వృద్ధుడిని అయిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం ఉదయం మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం శనివారం ఉదయం 8 గంటల సమయంలో దాదాపు 70 నుండి 80 సంవత్సరాల వయస్సు ఉన్న ఓ వృద్ధుడు మంద మల్లమ్మ చౌరస్తా వద్ద నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని వివరాలు తెలియరాలేదు. సంఘటనా ప్రాంతానికి చేరుకున్న మీర్‌పేట్ పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

# పార్కు స్థలాలు కబ్జాకు పాల్పడితే ఉపేక్షించేదే లేదు

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తుర్కయంజాల్ డిసెంబర్ 6, ప్రభాతవార్త**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ శివాజీ నగర్ కాలనీలో పార్కు స్థలం కొంతమంది వ్యక్తులు కబ్జాకు గురి చేస్తున్నారు. ఈ కబ్జా విషయాన్ని శివాజీ నగర్ కాలనీవాసులు ఇబ్రహీం పట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. మరియు మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి వారికి వినతి పత్రం అందజేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెంటనే స్పందించి మున్సిపాలిటీ అధికారులకు తెలియజేసి పార్కు స్థలం గురించి చెప్పిన వెంటనే ఆ పార్కు స్థలంలో పాతిన కడీలను జెసిబి సాయంతో కడీలు తీసివేయడం జరిగింది. ఇంకా మందు ఎవరైనా సరే పార్కు స్థలాలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. అదేవిధంగా శివాజీ నగర్ కాలనీలో డ్రైనేజ్ లేనందున కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు డ్రైనేజ్ లేదు అనే తెలియజేసిన వెంటనే ఎమ్మెల్యే అధికారులకు చెప్పి వెంటనే ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా కాలనీవాసులు ఎమ్మెల్యే గారికి కమిషనర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశా రు కార్యక్రమంలో వలపు రెడ్డి భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సత్యం గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌ని మర్యాదపూర్వక కలిసిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



తెలంగాణ భవన్లో కెటిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ,దొంతిరి హరిశంకర్ రెడ్డి మహేష్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు

**మేడిపల్లి, డిసెంబర్6, ప్రభాతవార్త :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిని శాలువాతో సత్కరిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ప్రజాసేవ, పట్టుదల, నగరాభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్న లక్ష్యంతో భవిష్యత్ కార్యాచరణపై సుస్థిర నిర్ణయాలు తీసుకోనున్నట్లు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి ,కొల్తూరి మహేష్, మైనార్టీ అధ్యక్షులు జిలాని పాషా, యూత్ అధ్యక్షులు ప్రభు,రాజశేఖర్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి,జోసెఫ్‌రెడ్డి పాల్గొన్నారు.

## పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ లక్ష్మయ్య ,కమిటీ సభ్యులు

**వనస్థలిపురం డిసెంబర్6.ప్రభాతవార్త** వనస్థలిపురం, సచివాలయ నగర్‌లో గల శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన సంవత్సర(2026) క్యాలెండర్ ను ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కె.లక్ష్మయ్య కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా నే నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈనెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తరాద్వారా దర్శనం కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు లక్ష్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పి.సత్యనారాయణ, బి.పాపారావు, గణపతి.శ్రీధర్,రామలక్ష్మి, సాంబశివరావు సునీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## బృందావన్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ బృందావన్ కాలనీలో రూ.71.77లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జంగం మధుకర్‌రెడ్డి, కాలనీవాసులు ప్రభాకర్‌రెడ్డి, మహేందర్ యాదవ్, హరిచంద్రారెడ్డి, రఘువీర్‌రెడ్డి, నగేష్, అశ్విన్ రెడ్డి, మల్లారెడ్డి, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు




ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం.

**ఉప్పల్, డిసెంబరు 6 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీదేవి నాట్యాలయ గురువు శ్రీదేవి అరుణ్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. ఈ సందర్భంగా జతిస్వరం, గణేశా పుష్పాంజలి, డోలాయంచాల, మహాదేవ, కృష్ణం కలయసఖి, మూషిక వాహన, మహాగణపతిమ్, పరమపురుషుడు, పదం, జావళి, దశావతరాలు తదితర అంశాలను కళాకారులు ప్రహర్షితా, అన్విత, కీర్తిక, మనుశ్రీ,యాషిక, ప్రణతి, పూర్వీక, ఖ్యాతి, ధన్విత, గీతికా, వాసుకి, మోక్షారెడ్డి, ఇషాన్వి తదితరులు ప్రదర్శించి మెప్పించారు. శ్రీ రామకృష్ణ ఆచార్యులు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కౌన్సిలర్స్ ఎస్ ఆర్, ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని,కాంగ్రెస్ నేతలు



నేరేడ్ మెట్ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలోఆనంద్‌బాగ్ చౌరస్తాలోని అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న అధ్యక్షుడు శ్రీనివాస్, గణేష్,రాజయ్య, రాకేష్ తదితరులు



సాహెబ్ నగర్‌లో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీ



బోడుప్పల్లో అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పిస్తున్న మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ , మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పోగుల నర్సింహారెడ్డి, వివిధ పార్టీల నాయకులు



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, ఐఎస్ సదన్ డివిజన్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్‌రెడ్డి.



చంపాపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు



రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి



ఎల్బీనగర్‌లో డా.బి.ఆర్.అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న సుధీర్ రెడ్డి తదితరులు



హయత్ నగర్ లో అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



నాచారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మల్లెల నర్సింగ్ రావు ఇతర నేతలు



అన్మగల్ హయత్ నగర్ లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జీవన్ రెడ్డి, నాయకులు



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అల్మాస్‌గూడ వైఎస్ఆర్ పార్కు కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లారెడ్డి



హబ్సిగూడలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న హబ్సిగూడ కాంగ్రెస్ పార్టీ నేతలు



చిలుకానగర్‌లో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

# ట్రంక్ లైన్ పూడికతీతకు రూ.1.98 కోట్ల నిధులు : పరమేశ్వర్‌రెడ్డి

**రామంతాపూర్, డిసెంబరు 6 ప్రభాతవార్త :** రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్‌లో ట్రంక్ లైన్ పూడిక తీసేందుకు సిఎం రేవంత్ రెడ్డి రూ.1.98 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పలువురు కాలనీ సంఘం నేతలకు నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో హబ్సిగూడ, రామంతాపూర్‌లకు మరోసారి భారీగా నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ట్రంక్ లైన్‌లో పూడిక తీత పనులకు ఏకంగా రూ.1.98 కోట్ల నిధులను సీవరేజ్ బోర్డ్ మంజూరు చేసిందని తెలిపారు. సూపర్ సక్కర్ మిషన్ తో ఈ పనులను చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కెటిఆర్ నగర్ కమాన్ నుండి రామంతాపూర్‌లోని మెడ్‌ప్లస్ శ్రీ రామ కాలనీ వరకు, రామంతాపూర్‌లోని మెడ్‌ప్లస్ శ్రీ రామ కాలనీ నుండి వాసవి నగర్ స్ట్రీట్ నెం.4 వరకు, వాసవి నగర్ స్ట్రీట్ నెం.4 నుండి రామ్ రెడ్డి నగర్ స్ట్రీట్ నెం.9 వరకు పూడిక



కాలనీ నేతలకు నిధుల మంజూరు పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

తీత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అధునిక టెక్నాలజీతో ఈ పనులు చేపడుతారని తెలిపారు. త్వరలోనే పనులను చేపట్టనున్నట్టుగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు సందీప్, పరివేద వెంకటేశ్వరరావు, యాదగిరి రెడ్డి, రామ బ్రహ్మం, ఉదయ్ కుమార్, జంగా రెడ్డి,భాస్కర్,జంగయ్య, సతీష్ గౌడ్, వంశీ, శ్రీను, మోహన్, సంతోష్,శివ, సాయి కృష్ణ, శ్రేయస్ పాల్గొన్నారు.

# ఎంఐఎం మెప్పు కోసమే బడంగ్‌పేట్‌ను చార్మినార్ జోన్‌లో కలిపారా?

కాంగ్రెస్ సర్కార్‌ను ప్రశ్నించిన చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం చేసిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎంఐఎం మెప్పు కోసమే పాతబస్తీ చార్మినార్ జోన్ పరిధిలో కలిపారా? అని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వ ర్‌రెడ్డి ప్రశ్నించారు. బడంగ్‌పేట్‌ను హైదరాబాద్ సౌత్‌జోన్ లోని చార్మినార్ జోన్‌లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ శనివారం బిజెపి ఆధ్వర్యంలో సేవ్ బడంగ్‌పేట్ నినాదంతో బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం ఎదుట బిజెపి అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డిల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమానికి ఎంపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఆందోళనకు మద్దతు పలికిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అనా లోచిత నిర్ణయాలపై విమర్శలు సంధించారు. పాతబస్తీని శాసించే ఎంఐఎం చెప్పు చేతుల్లో ఉన్న కాంగ్రెస్ వారి ప్రాప కం కోసమే అసంబద్ధ నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. ఇక్కడి బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి ప్రభుత్వం తక్షణమే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్పే పరిస్థితి వస్తుందని విశ్వేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు.



బడంగ్‌పేట్ సర్కిల్ ఎదుట ధర్నాలో ప్రసంగిస్తున్న చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్ చేయాలి:** శ్రీరాములు యాదవ్ జిహెచ్‌ఎంసిలో విలీనం చేసిన బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ ప్రాంతాన్ని కేంద్రంగా తీసుకొని జోన్‌గా ఏర్పాటు చేయాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. ధర్నాలో ఆయన ఉద్వేగపూరిత ప్రసంగం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇక్కడి ప్రజల మనోభావాలను, మనోభీష్టాన్ని పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చార్మినార్ జోన్‌లో బడంగ్‌పేట్‌ను కలిపిందని మండిపడ్డారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్ల బడంగ్‌పేట్ 20 సంవత్సరాలు వెనక్కి వెళ్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, మద్ది రాజశేఖర్‌రెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ కాలనీలవాసులు పాల్గొన్నారు.

# ప్రజలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోకుండానే గ్రేటర్‌లో విలీనం

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

ప్రజలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండానే ఏకపక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను జిహెచ్‌ఎంసిలో విలీనం చేసిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. బడంగ్‌పేట్ సర్కిల్‌లోని అల్మాస్‌గూడ చప్పిడి అడవిరెడ్డి గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆమె గ్రేటర్‌లో మున్సిపాలిటీల విలీనం అదే విధంగా బడంగ్‌పేట్‌ను చార్మినార్ జోన్‌లో కలిపిన విషయంపై స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఎందుకు ఎన్నికలు నిర్వహించడం లేదని తాను అసెంబ్లీలో ప్రస్తావించానని గుర్తు చేశారు. అయితే ఇటీవల రాత్రికి రాత్రే వాటిని జిహెచ్‌ఎంసిలో విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందనీ దీనిపై ఎవరి అభిప్రాయం తీసుకోకపోవడం శోచనీయమన్నారు. మరో పదేళ్లు బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఉండాల్సింది32 డివిజన్లు ఉన్న బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్లు అందరూ బాగా పని చేశారనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వీధి దీపాలు, మంచి నీళ్ల ఆఖరికి చెత్త సమస్యలు వచ్చినా స్పందించి గ్రామాల్లో వార్డు మెంబర్ మాదిరిగా తిరిగి వాటి పరిష్కారానికి పాటుపడ్డారని ఆమె ప్రశంసించారు. 5 సంవత్సరాలు వారు చక్కని సేవలు అందించిన నేపథ్యంలో ఇలాగే కార్పొరేషన్ మరో పదేళ్లు ఉంటే మరిన్ని సేవలు,



బడంగ్‌పేట్ సర్కిల్‌లోని అల్మాస్‌గూడలో కార్యక్రమానికి హాజరైన సబితా ఇంద్రారెడ్డి

ఇక్కడి ప్రాంతాలు అభివృద్ధి జరిగేదని ఆమె అన్నారు. బడంగ్‌పేట్ జోన్ విషయమై గ్రేటర్ కమీషనర్‌తో మాట్లాడా జిహెచ్‌ఎంసిలో విలీనం అయిన బడంగ్‌పేట్ కార్పొరేషన్‌ను ప్రత్యేకంగా జోన్ ఏర్పాటు చేసే విషయమై గ్రేటర్ హైదరాబాద్ కమీషనర్‌తో తాను మాట్లాడానని సబితారెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం చార్మినార్ జోన్ కిందకు తీసుకొచ్చినా ఇక్కడి ప్రజలు గానీ నాయకులు గానీ, మాజీలు గానీ ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఎల్బీనగర్ జోన్‌లో డివిజన్ల సంఖ్య ఎక్కువ ఉన్నందున బడంగ్‌పేట్‌ను అందులో విలీనం చేయలేదని ఆమె వెల్లడించారు. వచ్చే 10 రోజుల తర్వాత విలీన ప్రక్రియలు సజావుగా జరిగిన తర్వాత జిహెచ్‌ఎంసిలో జోన్‌ల సంఖ్యను పెంచే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను కలిపి ఒక ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేస్తారని ఆమె తెలిపారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి -కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి



రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్ పేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మూసారాం బాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ లోని పెద్దబజార్ బస్తీ వద్ద రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక బస్తీవాసులు, జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కొద్ది రోజులలో రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. డివిజన్ లో ఇప్పటి వరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ప్రతిపాదనలను రూపొందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలోవర్క్ ఇన్ స్పెక్టర్ సత్తిరెడ్డి , సూపర్వైజర్ సతీష్ ,కాలనీవాసులురాము యాదవ్, దేవేందర్,దీపక్ ,సాదిక్ ,చందు,ధర్మేంద్ర,పరశురాం నాయక్,సాయినాథ్ రెడ్డితదితరులు పాల్గొన్నారు


## ప్రజా సంక్షేమం కోసమే ప్రతి అడుగు : నర్సింహ్మ రెడ్డి



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో కార్పొరేటర్

**హయత్ నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

ప్రజల సమస్యలపై అధికారులతో కొట్లాడి నిధులను సమకూర్చు తున్నామని... ప్రజా సంక్షేమ కోసం అనునిత్యం కృషి చేస్తున్నా మని మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. లెక్చరర్స్ కాలనీలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాలు మొదటి అంతస్థు, సీఎస్ఆర్ కాలనీలో 7 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన శనివారం కాలనీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జలమండలి ఎండీని పలు మార్లు కలిసి డ్రైనేజీ కి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కొన్ని కాలనీలలో తాగునీటి పైప్లైన్, భూగర్భ డ్రైనేజీ లైన్ల టెండర్ ప్రాసెస్ లో ఉన్నాయని తొందరలోనే ఆ పనులు కూడా పూర్తయ్యేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు సత్తిపండు, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య యాదవ్, కృష్ణయ్య, రవి కుమార్ గౌడ్, వెంకట రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పి.గోపాల్ రెడ్డి, యాదయ్య, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



ముసారాంబాగ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్, నాయకులు కిషన్ సింగ్ ,మహేష్, లింగాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు

## రామంతాపూర్‌లో సిసి రోడ్డు పనులు : బండారు శ్రీవాణి



రామంతాపూర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, డిసెంబరు 6 ప్రభాతవార్త :** రామంతపూర్ డివిజన్ పరిధిలోని కామాక్షిపురం , ఎండోమెంట్ కాలనీ, ఆర్టీసీ కాలనీలో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్ అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులు దశలవారిగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ నాగమణి, ఏఈ మౌనిక, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, కాలనీ సంఘం నేతలు బండారు వెంకట్రావు, పసుల ప్రభాకర్ రెడ్డి, చింతోజు శ్రీనివాసాచారి, ప్రహ్లద్, కందకట్ల దయానంద రెడ్డి, సంకూరి కుమారస్వామి, కల్మకల లింగం, తమ్మలి రవి, దుర్గేష్, నాసు సతీష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర వంజరి సంఘ కార్యాలయాన్ని సందర్శించిన మహారాష్ట్ర వంజరి సంఘం ప్రముఖులు




కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు

**తార్నాక, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఉప్పల్ భగాయత్ వంజరి కుల రాష్ట్ర ఆత్మగౌరవ భవనాన్ని అటు తార్నాక లో గల రాష్ట్ర వంజరి కుల సంఘం కార్యాలయాన్ని మహారాష్ట్ర కు చెందిన వంజరి ప్రముఖులు సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర పర్యటన లో భాగంగా మహారాష్ట్ర నుండి వంజరి కుల ప్రముఖులు మహారాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ అజయ్ ముండే, పూణే కు చెందిన న్యాయవాది విజయ్ దాత్రిక, ఇతర ప్రముఖులు ఉప్పల్ బాగాయత్, తార్నాక సంఘ కార్యాలయనికి విచ్చేసి అతిధ్యం స్వీకరించారు. కాగా వారిని రాష్ట్ర అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాకార్యదర్శి కాందారి వెంకటేశం, ప్రచార కమిటీ ఛైర్మన్ కాలేరు రామోజీ, బిజెపి సీనియర్ నేత వై కృష్ణ , కాంటోన్మెంట్ బిజెపి నేత బానుక మల్లికార్జున్, కరిపే ప్రవీణ్, ఆముద లక్ష్మణ్, సాలవేరు దేవిక,రాష్ట్ర కార్యాలయ నిర్వాహ కులు పటేరి రాజు , నాయకులు వంజరి నాగరాజు సాధరంగా ఆహ్వానించి సన్మానించారు. ఈసందర్భంగా మహారాష్ట్ర ప్రతినిధులు తెలంగాణ వంజరి సంఘం కార్యవర్గం చేస్తున్న అభివృద్ధిని ప్రశంసించారు.

## బడంగ్‌పేట్ ప్రత్యేక జోన్ కోసం మల్‌రెడ్డిని ఆశ్రయించిన పారిజాత

**సరూర్‌నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ ఎమ్మెల్యే అయిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మల్‌రెడ్డి రంగారెడ్డిని శనివారం మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసారు. జిహెచ్‌ఎంసిలో విలీనం చేసిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను హైదరాబాద్ పాతబస్తీలోనున్న చార్మినార్ జోన్ లో కలపడంపై స్పందించిన సదరు నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆశ్రయించారు. ఈ మేరకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత, బడంగ్‌పేట్ పాత నగర పంచాయతీ/ పాత మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి దంపతులు తమ అనుచర వర్గంతో కలిసి మల్‌రెడ్డి రంగారెడ్డి వద్దకు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఆయనను కలిసి మర్యాదపూర్వకంగా సన్మానించిన అనంతరం తమ ప్రాంతం చార్మినార్ జోన్‌లో విలీనం జరిగిన విషయాన్ని ప్రస్తావించారు. అయితే బడంగ్‌పేట్‌ను గ్రేటర్‌లో ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయడానికి సహకరించాలని వారు మల్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ యువ సీనియర్ నాయకుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, అల్మాస్‌గూడ నాయకుడు దిండు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు గిరి ముదిరాజ్ పాల్గొన్నారు.